# విహారి

భవానీ ఫణి



**కవిత:** విహారి

**రచన:** భవానీ ఫణి

ప్రచురణ: కినిగె పత్రిక http://patrika.kinige.com

కాలం: ఏప్రిల్ 2014

శాశ్వత లింకు : http://patrika.kinige.com/?p=2293

©Author.

**What can you do with this document?**

Read it!
Store this PDF on your device.
Share the link with your friends
Share this PDF with your friends via personal communication (e.g. email)
Take printouts for personal use

**What is not allowed by Owner of this document?**
Editing the document. No page to be removed or added.
Distributing to public (instead kindly share the link to Kinige given above)

# విహారి

సుదూరతీరం వైపుకి సాగే
సుదీర్ఘ ప్రయాణంలో
సముద్రపు అలలనే
సింహాసనంగా చేసుకుని
సేద తీరే సైబీరియన్ పక్షుల్లా
ఈ దేహపు కదలి విడిదిలో
విశ్రమించే ఓ విశ్వ విహారిని నేను

తెల్లవారు ఝాముున
తమస్సామ్రాజ్యాన
వేగంగా కదిలే కనుపాపల్లో పుట్టి
విచ్చుకున్న కనురెప్పలతో పాటుగా
విరిగి పడి కరిగిపోయే కమ్మనికలలా
జననం లోంచి మరణంలోకి
జారిపడే జీవిత రహస్యాన్ని నేను

అత్యున్నత  పర్వతాల
పాదాల చెంత ప్రాణం పోసుకుని
మెలికలెన్నో తిరుగుతూ
లోతైన సంద్రపు ఒడిని చేరుకునే మహానదం వంటి
మహోద్ధృతమైన ఆలోచనా పరంపరను
నిర్వికారంగా నిలబడి చూసే
మనిషిలోని పరమాత్మను నేను!!!

★

For Latest Telugu Books - Visit now:

Kinige.com